[ గత సంచిక తరువాయి ]

పెద్ద కథ

# "కరిగిపోయిన కల"

"చదువూ సంధ్యాలేని వాకు పిల్లనిచ్చే పిచ్చివాడు ఎవరా?" అని నవ్వు వచ్చింది. అయినా తప్పుతుందా ఇంటికి వెళ్ళాను. ఉన్న బలగమంతా తరలి వెళ్ళాం.

పిల్లని చూస్తే మావాళ్ళకు నోట మాట రాలేదు. చదువుల సరస్వతి, అందాల భరిణ, గాన కోకిల అక్కడే తాంబూలాలు పుచ్చుకునేటందుకు మావాళ్ళు సిద్ధపడ్డారు.

మా వుబలాటం చూసి కన్యాదాత రవ్వంత తటపటాయించాడు. మొగ పెళ్ళివారి యింటి దగ్గర తాంబూలాలు పుచ్చుకోవటం ఆచారం. ఆనవాయితీ అని సవినయంగానే మనవి చేశాడు.

మేము ఏనుగెక్కినంత సంబరంతో యింటికి తిరిగి వచ్చాం. మా అమ్మమ్మ, అమ్మ, నాన్న మా రామానికి పెళ్ళి కాబోతుందని ఆనందపడ్డారు

పదిరోజులు గడిచాయి. పదిహేనురోజులు గడిచాయి. ఆ వూరినుంచి మనిషి కాదు కదా కనీసం కాకిచేతకూడా కబురు రాలేదు సరే యింకొక నాలుగురోజులకు మా కాకే అటు వెళ్ళి. అసలు వార్త చల్లగా తీసుకుని వచ్చి మాచెవిని వూది తనదోవను చక్కాపోయాడు

"పిల్లవాడు పిల్లకు నచ్చలేదు"

ఆవార్త రావడమేమిటి యింట్లో లంకా దహనమంత పని జరిగింది

అమ్మమ్మ, బామ్మ, అమ్మ వగైరా స్త్రీజనమంతా ఆ పిల్లలో తమకు కనబడిన లోపాలన్నీ ఒక్కసారి పనస చదివినట్టు చదివి వల్లించి,

"మొగబిడ్డకు నష్టమేమిటి కోటి అంటె కోటి మంది పిల్లనిస్తారు" అని నన్ను సముదాయించి వాళ్ళ పనులలోకి వాళ్ళు వెళ్ళిపోయారు

పైకి నవ్వుతూనే వున్నా లోపల బాధగానే వుంది ఈ మగరాయుడిని ఒక చిన్నది తోసి రాజన్నది. నన్ను చులకన చేసింది. నిరాకరించింది తనకు నీడ నివ్వటానికి తగని వాడని. నలుగురి ముందర వెల్లడిచేసి నన్ను యింత అవమాన పరుస్తుందా?

అయినా యీకాలపు ఆడపిల్లలంతే. చిన్నపిల్లల పెళ్ళిల్లే హాయి! ఏదో పెద్దవాళ్ళ ఏర్పాటు చేసి మూడు ముళ్ళు వేయిస్తారు. మంచో, చెడో, సంసార మంటూ సాగిపోతుంది.

"రామం!" అంటూ నాన్న కంఠం వినిపించింది. నా 'బిక్క' ముఖం చూసి ఆయన నన్ను ఓదారుస్తూ.

ఇంతమాత్రం దానికే ఎందుకురా యిల్లా బాధపడతావు! మీ అమ్మ కూడా మొదట్లో యిలాగే వుంది. అంది అంటేమాత్రం మా పెళ్ళి తప్పిందా? లక్షణంగా కాపురంచేస్తోంది రాసి వుంటే గీత ఎవరు తప్పించగలరు చెప్పు.

శ్రీ మల్లాది సూరిబాబు

"రేపు మదరాసు వెళుతున్నా"

"అలాగే దీన్నిగురించి బాధ పడకు. ఇది కాకపోతే యింకొకటి".

మర్నాడు గ్రాండు ట్రంకులో బయలు దేరి మదరాసు వచ్చాను నేను రూముకుచేరే రాత్రి తొమ్మిది అయింది మణి లేదు. నంజుడయ్యని అడుగుతే, పక్కయింటి వాళ్ళతో కలిసి సినిమాకు వెళ్ళాడనితెలిసింది

భోజనంచేసి పడుకున్నాను. పది దాటిన తరువాత మణివచ్చాడు

మంచి హుషారుగావున్నాడు. నన్ను చూడ పక్కలో కూర్చొని "హలో రామం" అని అన్నాడు.

హలో,

ఇంట్లో అంతా కులాసా? పెళ్ళెప్పుడు.

పిల్లకు నేను నచ్చలేదు.

డోంట్‌వర్రి (Dont worry) దాన్ని తలదన్నే పిల్ల యింకొకర్తె వస్తుందిలే

సరిగ్గా మానాన్న అన్నట్టుగానే అంటున్నావే

మొగవాడు ఎవరైనా సరే అనే మాట అదే.

గుడ్ నైట్.

పడుకో గుడ్‌నైట్.

మర్నాడు ఉదయం మణి ఎక్కడికో హడావిడిగా తయారవుతున్నాడు.

మహాబలిపురం వెళుతున్నాం రాత్రి కల్లా వచ్చేస్తాం.

సరే.

పోని నువ్వుకూడా వస్తావా ?

ఎవరెవరు వెళుతున్నారు.

కమలావాళ్ళ బంధువులు ఎవరో వచ్చారు వెడుతున్నాం

కమల కూడా వస్తోందా ?

ష్యూర్ !

Then go ahead. Where two is company three is crowd.

థాంక్యూ, అంటూ నవ్వుకుంటూ మణి వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం భోజనంచేసి పడుకున్నా. నిద్దర లేచేసరికి సాయంకాలం నాలుగైంది. స్నానంచేసి డ్రస్ చేసుకుని మెరినాకు వెళ్లాను గంట అయిదు అయినా ఎండ మెండుగానే వుంది ఇప్పటి నుంచి యిసుకలో పడి ఏం అఘోరిస్తామని అనుకొని, ఆక్వేరియం హోటలులోకి వెళ్ళాను. ఇంకా అట్టే జనాభా లేకపోవడం వల్ల అంతా పలచ పలచగానే వుంది. నేను మామూలుగా కూర్చునే చోటుకు వెళ్ళాను. అక్కడ నుంచి సముద్రం బాగా కనిపిస్తుంది ఇద్దరు ఆడపిల్లలు ఆ బల్ల దగ్గర కూర్చొని వున్నారు. నేను యింకో బల్ల దగ్గరకు వెళ్ళబోతూ వాళ్ళవంకపరకాయించి చూశాను. గులాబీరంగు చీర కట్టుకున్న ఒక పిల్ల యింకొక పిల్లతో మాట్లాడుతోంది నేను ఆగడం చూసి నావంక ఒక్క క్షణం చూసి, చిరునవ్వు నవ్వింది అప్పుడు ఆవ్యక్తిగుర్తుకు వచ్చింది

"పద్మలాల్‌వాని" మీటింగ్ రోజున పంజాబి డ్రస్‌లో వుంది. ఈ రోజున చీర కట్టుకుంది అందుకనే పరిస్థితి అర్థం కావటానికి అరనిముషం పట్టింది.

నేను "హల్లో" అని అన్నాను.

"నమస్తే" అని పలికింది

"కులాసా"

థాంక్యూ ! ఫ్రెండ్స్‌తో వచ్చారా

లేదు ఒంటరిగానే వచ్చాను

కూర్చోండి. ఈవిడ నా ఫ్రెండ్ మిస్ శీలా అని పరిచయం చేశింది శీలా రెండు నిముషాలు మా దగ్గర కూర్చోని. మామూలు మాటలు మాట్లాడి వెళ్ళిపోయింది.

ఆ రోజున మీరు చాలా బాగా మాట్లాడారు

మీ కంఠెనా

నేను హిందీ మాట్లాడే ప్రాంతలో పుట్టి పెరిగిన దాన్ని; మీరు దక్షిణాదినే వుండి యింత బాగా మాట్లాడారు, చాలా ఆశ్చర్యం కాదు ?

నా ఉపన్యాసం మీ ఒక్కరికన్నా నచ్చింది అదే సంతోషం.

నేను నిజంగానే చెప్తున్నాను. నాకుచాలా నచ్చింది మీటింగు అయిన తరువాత మిమ్మల్ని కలుసు కుందామని నేను షీలా అనుకున్నాం కాని

సిగ్గుపడి వుంటారు.

నిజం !

ఇప్పుడైనా మంచిది మన ఒకరి కొరకం యింట్రడ్యూస్ చేసు కుందాం. నా పేరు "రామం" విద్య ఉద్యోగం రెండూ లేనివాడిని. పెద్దలు యిచ్చే డబ్బు తీసుకునివచ్చి యీ పుస్తకాలక్షేపం చేస్తూ వుంటాను.

పద్మ ఒక్క క్షణం మాట్లాడలేదు. ముఖంలో బాధ కనిపించింది. వెంటనే చిరు నవ్వు వచ్చింది.

లేని వాళ్ళకా వుద్యోగాలు చేసేది మీకు అవసరం లేదను కుంటాను

మీరు

నా పేరు పద్మ క్వీన్ మేరీస్‌లో బి ఎ చదువుతున్నాను. వారానికి రెండుసార్లు హిందీ కాలేజీకి వస్తాను. మా నాన్నగారు యిక్కడ వక యింజనియరింగ్ ఫరమ్‌కు జనరల్ మేనేజరుగా వుంటున్నారు.

కాఫీ త్రాగటం పూర్తిచేసి యిద్దరం బయట యిసుకలో వచ్చి కూర్చున్నాం.

"మీరు" హిందీ ఎక్కడనేర్చుకున్నారు?" అని హిందీలో అడిగింది

స్వయంగానే

నిజం ఇంత మంచి ఉచ్ఛారణ ఎట్లా వచ్చింది ?

రేడియోలో హిందీ పాఠాలు విని పుస్తకాలు చదివి

మీరు అసాధారణమైయిన వ్యక్తులు

అసలు విషయం తెలియనంతకాలం అంతా అల్లాగే కనిపిస్తారు

మీ స్పీచ్ విని నేను చాలా యింప్రెస్ అయ్యాను ఎంతపాలిష్‌గా మాట్లాడారు! తరుచూ వుపన్యాసాలు యిస్తూ వుంటారా ?

మీరు మొన్న విన్నదే మొదటది,

నేను నమ్మను.

అబద్దాన్ని నిజంగా నిరూపించవచ్చు కాని నమ్మనివాళ్ళ ఎదుట నిజాన్ని నిజంగా నిరూపించటం చాలా కష్టం.

మీరు తమాషాగా మాట్లాడతారు.

థాంక్స్

దేనికి ?

మీరిచ్చిన కాంప్లిమెంటుకి

నమ్మకూడని వాళ్ళకు నిజం కూడా కాంప్లిమెంటులాగా కనిపిస్తుంది

మీరు లాయర్ను కావలసింది

ఇప్పుడు వీలు లేదుగా

బి ఎ. తరువాత ఏం చదువుతారు

ఎమ్. ఎ ఫిలాసఫీ.

అప్పుడు మీతో మాట్లాడలేము

ఎందుకని !

"బి ఎ. లోనే యింత తర్కంగా మాట్లాడే వారు రేపు "మెటఫిజిక్సు" "మిష్టిసిజమ్" వగైరా వగైరా చదివి విదుషీ మణులైన తరువాత మీతో వాదించటం మాశక్తికి మించిన పని"

ఎంత చదివినా నేను మీకంటే చిన్నదాన్నే

వయస్సులో

కాదు అన్నింటిలోనూ

ఎందుకని !

అది అంతే

క్రాస్‌వర్డు పజిల్సు మానెయ్యండి

నాకు అలవాటు లేదు

అయితే మీరు మాట్లాడేదేమిటో యీ అజ్ఞానికి అర్థమయ్యే భాషలో చెప్పండి.

పద్మ ఒక్కక్షణం ఏం మాట్లాడలేదు

"వెళ్ళిపోదామా" అని అడిగాను

"వెళదాం" అంటూ బయలుదేరింది

ఇద్దరం ప్రెసిడెన్సీకాలేజి దగ్గరకు వచ్చాం

"మీ బస ఎక్కడ" అని అడిగింది

8 రామస్వామి స్ట్రీటు త్యాగరాయనగరం

మా యిద్దరి దగ్గరకు ఒక నల్లటి ఫియట్ కారు వచ్చి ఆగింది. డ్రైవరు దిగి తలుపు తీశాడు.

"రండి మీ యింటి దగ్గర డ్రాపు చేస్తాను అని పద్మ అన్నది

"మీకు అనవసరమైన శ్రమ"

శ్రమపడేది నేను కాదుగా, కారు అని అంది

నాకు వక్కసారి నవ్వు వచ్చింది.

"దేనికి లెండి బస్సులో వెళ్ళిపోతాను"

పద్మ నావంక ఒక్కక్షణం మౌనంగా చూశింది అంతలోనే కోపంనటిస్తూ

"మీ యింటికి నేను రావడం యిష్టం లేదన్నమాట" అని అన్నది. నేనేం మాట్లాడకుండా కారులో ఎక్కి కూర్చున్నా.

తనుకూడా కారులో కూర్చొని థాంక్స్ అని అన్నది

ఆ మాట అనవలసింది నేను

ఎందుకని ?

మీరు చూపించే ఆత్మీయతకు, అభిమానానికి, కృతజ్ఞత చెప్పుకోవలసిన వాడిని నేను.

పద్మ ఏం మాట్లాడలేదు. చిరునవ్వులో ఏదో ఆలోచిస్తోంది.

నాకు మాత్రం ఎందుకనో గాని మనస్సులో ఒక మాట అనిపించిది ఈ పందొమ్మిది వాళ్ళ ఎంత విచిత్రమైన వ్యక్తులు ! మనుష్యులలో ఎంతచొరవా ఎంత ధైర్యం ఉన్నాయి !

హిందీలో ఏమైనా పరీక్షలు ప్యాసు అయ్యారా అని ఆ అమ్మాయి అడిగింది.

లేదండి

చదవండి మీరు తప్పక ప్యాసు కాగలరు.

నేనేం మాట్లాడ లేదు ఇల్లు సమీపించింది అప్పుడు నా మనస్సులో మరొక సమస్య వచ్చింది

నేను బ్రహ్మచారిని, యీ పిల్ల ఎవరో మా గార్డియనుకు తెలియదు యీ అసుర సంధ్యవేళలో యీ మనిషిని మా రూమ్‌కు తీసుకువెడితే ఎన్ని అనర్థకాలకైనా దారి తీయవచ్చు. అని ఎందుకనో మనస్సుకు అనిపించింది

కారు కమలా వాళ్ళ యింటి దగ్గరకు రాగానే కారు ఆపించాను. రండి అని అంటూ ఆ అమ్మాయిని ఆహ్వానించాను.

ఇంటి ముందు కారు ఆగిన శ్వబడి విన బడగానే కమల వరండాలోకి వచ్చి నిలబడింది

నన్ను చూడగానే చిరునవ్వుతో పలుకరించ బోయి, అంతలోనే ప్రక్కనున్న వ్యక్తి కంట బడగానే గతుక్కుమని మేము తనని దరిసేరే రెండు క్షణాలలోనే మూగ కన్నులలో వెయ్యి నొక్క ప్రశ్నలు శర పరంపరలుగా కుప్పించి వేసింది.

ఎవరు యీ అమ్మాయి !

యీ అమ్మాయితో నీకు పరిచయం ఎల్లా అయింది ?

మీ యిద్దరూ మా యింటికి రావడంలో ఉద్దేశ్యం ఏమిటి వగైరా ప్రశ్నలు అనేకం కనిపించాయి వినిపించాయి.

ఈ ప్రశ్న లన్నింటికి సమాధానం చెప్ప కుండా. పద్మను కమలకు పరిచయంచేసి. యింట్లోకి వెళ్ళాం. వాళ్ళ డ్రాయింగురూమ్ లోకి వెళ్ళి, కూర్చోగానే నేనే మొదటి ప్రశ్న వేశాను.

మహాబలిపురం నుంచి అప్పుడే వచ్చే శారేం ?

అక్కడ విపరీతమైన వానగా వుంది తిరిగి వచ్చేశాం

మణి ఏడి !

రూమ్‌లో వున్నారు

నేను వెళ్ళి మణిని పిలుచుకుని వచ్చాను. వాడు వచ్చి వంక ఒక్క క్షణం పరకాయించి చూశాడు. నేను పద్మకు పరిచయం చెయ్య గానే.

గ్లాడ్ టు మీట్ యు అని అమ్మాయితో అని నావంక చూసి శుభం అని అన్నాడు.

కమల నవ్వింది

అర్థం కానట్టు పద్మ మా వంక చూసింది

మీరు వాళ్ళ యింట్లోకి రావడం చాలా శుభ ప్రదమని మా మిత్రులు భావిస్తున్నారు. అని పద్మతో అన్నాను.

పద్మ ముఖంలో సంతోషం కనిపించింది. మిమ్మల్ని అందరు కలుసుకోవడం వల్ల నాకు చాలా ఆనందంగా వుంది అని అంది

రెండు నిమిషాలలోనే కమల పద్మ చాలా దగ్గర స్నేహితులయ్యారు. కమల యిచ్చిన కాఫీ త్రాగి. పద్మ యింటికి వెడతానంటూ లేచింది మేమంత కారు దగ్గరకు వచ్చాం.

పద్మ కారులో కూర్చొని తలుపు వెయ్య బోతూ నావంక చూసి శనివారం మీకేమైనా పనివుందా అని అడిగింది.

నేను ఒక్కక్షణం తటపటాయించి.

ఏమి లేదు

మా యింటికి మీరంత తప్పకుండా టీ కి రావాలి అని అంది.

కమల మణి ఒకరివంక ఒకరు చూచు కున్నారు.

నేను థాంక్యూ అని అన్నాను.

24 సి.పి. రామస్వామి అయ్యర్ రోడ్డు అన్నామలైపురం అంటూ తమ అడ్రసుచెప్పి

తప్పకుండా రావలె అంటూ యింకొక సారి హెచ్చరికచేసి వెళ్లిపోయింది.

కారు సందు మలుపు తిరిగి ఉస్మాన్ రోడ్డు మీదకు వెళ్లిపోయింది.

నేను రూమ్‌కు వెడదామని బయలుదేర బోయాను. మణి ఒక్క అడుగు ముందుకు వేసి

కంగ్రాచ్యులేషన్స్ అని అన్నాను.

కమల కొంటెగా నవ్వి ఏమో అను కున్నాను మీరు భలే అసాధ్యులు అని అన్నది

నేనే మాట్లాడలేదు సరాసరి రూమ్‌కు బయలు దేరాను గేటుదగ్గర కన్నియమ్మ నిల బడి వుంది. (సశేషం)

[ గత సంచిక తరువాయి ]

ఎవరండీ అమ్మగారు. అని అరవంలో అడిగింది.

ఏం!

మీ ప్రక్కన నిలబడితె చాలాబాగున్నాడు అని అన్నది.

నేను ఒక్కక్షణం ఆగి నీ ప్రక్కన నిలబడే వాడూ వస్తాడులే తొందరపడకూ అని అన్నాను అతికోపం నటిసూ

పో స్వామీ అంటూ లోపలకి వెళ్ళి పోయింది.

రెండు రోజులు గడచినతరువాత శనివారం వచ్చింది శనివారం గురించి నేను అప్టే శ్రద్ధ తీసుకోకపోయినా మణి మాత్రం జ్ఞాపకం పెట్టుకున్నాడు.

## పెద్ద కథ

నా ఉపన్యాసాన్ని అంత ఖచ్చితంగా మెచ్చుకున్న మనిషి. నాకు పిలచి ఆతిధ్యం యిస్తానంటె. తిరస్కరించిన నాకు మహాపాపం చుట్టుకుంటుంది; తప్పక వెళ్ళాలి.

మనస్సుకు యీ నిర్ణయం రావడమేమిటి కాలు నిలువలేదు ఎప్పుడు నాలుగు గంటలు అవుతుందా అని గడియారం వంక చూస్తూ కూర్చున్న ఒంటి గంట కొడుతూ వుండగా రెండవ డెలివరీ పోస్టు వచ్చింది నాకు పరిచయం లేని దస్తూరితో ఒక ఉత్తరం వచ్చింది.

అకస్మాత్తుగా ఢిల్లీ వెళ్ళిపోతున్నాం నెల రోజులలో తిరిగి వచ్చేస్తాం. రాగానే తప్పక

# "తిరిగిపోయిన కల"

కాలేజీకి వెళ్ళబోతూ రామం అయాం సారీ, నేను సాయంకాలము ఆలస్యంగా వస్తానురా మాకు కాలేజీలో సైంటిఫిక్ సెమినార్ వుంది. మీ ఫ్రెండు వాళ్ళ యింటికి రాలేనందుకు ఎక్స్‌క్యూజ్ చెప్పరా అనిఅన్నాడు

ఓకే అని నేను అన్నాను

వాడు కాలేజీకి వెళ్ళిన పదినిముషాలకు బాలచందర్‌గారు వచ్చారు. సాయంకాలము టీసూ వాళ్ళ అమ్మాయి ఏదో అకస్మాత్తు అర్జెంటు పనిమీద వెళ్ళవలసి వుందని అందు వని పద్మ వాళ్ళ యింటికి రాలేనని కమల చెప్పమని చెప్పమన్నదని తెలియపరచాడు.

ముగ్గురిలో మిగిలినదల్లా నేనొక్కడినే.

నాకు కాలేజీలో సెమినార్ కాని అకస్మాత్తుగా అర్జెంటుపనిగాని లేవు అంతేగాదు

మాయింటికి రావాలి. ఏమీ అనుకోరు కదూ! నన్ను క్షమించండి -పద్మ.

పైన తలకట్టు లేదుకాని కింద సంతకం వుంది కవరుమీద నా ఎడ్రెసే వుంది కాబట్టి యీ వుత్తరం నాకే.

ఆ వుత్తరం తీసుకువెళ్ళి కమలకు చూపించాను.

అయాం సారీ! అని అన్నది.

నేను నవ్వాను. నా వంక ఆశ్చర్యంగా చూసింది

చాలా మంచి మనిషిలాగా వుంది అని కమల అన్నది.

శ్రీ మల్లాది సూరిబాబు

నేనేం మాట్లాడలేదు మాయింటి వంకనే చూస్తూ వున్నాను. కమల కూడా అటువైపే చూసింది.

ఎదురియింట్లో పనిచేసే కుర్రివాడు మా యింటి గేటులోకి వస్తున్న కన్నియమ్మని చూసి ఏదో వినిపించి వినపడనట్లు అన్నాడు

అది ఆగి భయంగా మేము వున్నచోటుకు చూసింది.

మేము తనవంక చూడలేదని అనుకుని వాడివంక చూసి చిరునవ్వు నవ్వింది. వాడు తన దగ్గర వున్న సంపెంగ పువ్వు ఆపిల్లకు యిచ్చాడు.

యీ దృశ్యం చూసి నేనూ కమలా బిగ్గరగా నవ్వాం. వాళ్ళిద్దరూ తూనీగలలాగా పారిపోయారు.

నేను నవ్వుతూ "కాదల్" (ప్రేమ) అని అన్నాను.

కమలకూడా నవ్వుతూ ఆమా! (అవును) అని అన్నది.

ఆ రోజు నుంచి నాజీవిత మొక క్రొత్త మలుపు తిరిగింది. పైకి మామూలుగావున్నా, నా మనస్సు మాత్రం రోజులు లెక్క పెడుతోంది. నెలరోజులు అంటె ముప్పైరోజులు గడిస్తేనే కాని నన్ను మెచ్చుకుని, నా స్నేహాన్ని కోరిన వ్యక్తి యీ మహా నగరానికి తిరిగిరాడు. తన ఢిల్లీ ఎడ్రిసు యిస్తే ఎంత బాగుండేది.

కాని ఎంత ఆశ్చర్యం కొందరితో మన జీవితమంతా గడుపుతాం కాని వారి వల్ల మన జీవితంలో ఎటువంటి మార్పు రాదు. మెరుపు లాగావచ్చిన యీ వ్యక్తి కొద్దిక్షణాలుమాత్రం పరిచయం వున్న యీ వ్యక్తి కోసమని నా మనస్సు ఎందుకని యింత ఎదురు చూస్తోంది?

ఎవరు? మేమెవరం? ఎందుకీఅనుబంధం?

ఈ ఆలోచనలే తరచూ మనస్సునిమధనం చేసేవి.

ఈ ప్రశ్నలు ఎందుకని నేను ఎవ్వరిని అడగ లేదు. వీటికి సమాధానం ఏమిటని కూడా నేను ఎవ్వరిని అర్థించలేదు.

ఇరవై ఆరు రోజులు యిలా గడిచాయి. ఆరోజు తిథి ఏమిటో నాకు తెలియదు. కాని తెలిసినదల్లా ఆరోజు రాత్రి ఆకాశం మీద చందమామ నిండుగా వున్నాడు.

పుచ్చపువ్వు లాంటి వెన్నెల పెర్రిగా కాస్తోంది. వెన్నెల వెలుగు కొబ్బరి ఆకుల మీద పడి అవి వెండి రేకుల లాగా మెరుస్తున్నాయి

నా మనస్సు ఎందుకనో ఒక్కసారి మూగబోయింది. హృదయ మంతా నిశ్శబ్దంతో నిండిపోయింది. ఈ నిశ్శబ్దాన్ని చీల్చుకుంటూ ఎక్కడిదో పాట వినవచ్చింది.

ఎంతహాయి యీరేయి నిండెనో
ఎన్నినాళ్ళకు యీబ్రతుకు పండెనో
మనసున మల్లెల మాలలూగెనే....

ఒరేయి భానుమతీ! అంటూ మా మణి కంఠం నన్ను పిలిచింది.

నేను ఉలిక్కి పడ్డాను.

ఏమిటిరా యీ విరహం! అంటూ ఎదురు సవాల్ వేశాడు.

నేను నవ్వి వూరుకున్నాను.

దామం ఒక శుభవార్త చెప్పనా?

చెప్పు.

అమెరికా వెళుతున్నాను.

నిజం!

కాలేజీ వాళ్ళు యిద్దరు స్టూడెంట్సుకు స్కాలర్ షిప్ యిస్తున్నారు. అందులో

నన్నూ. పరమశివన్ మొదలియారును నెలకొపుచేశారు.

కంగా్రిచ్యులేషన్సు. మరి మాకు పార్టీ ఎప్పుడూ... కమలతో చెప్పావా.

ఇంట్లో లేదు. హిందీ విద్యా సాధానికి వెళ్ళింది. రాగానే చెబుతాను.

ఎప్పుడు వెడతావు.

యింకా రెండుమూడు నెలలలో.

జనవరిలోనా.

అప్పుడే.

ఇంటికి టెలిగ్రాము యిచ్చావా.

కాలేజినుంచే యిచ్చాను.

ఇంతలో కమలా వాళ్ళ యింట్లో దీపం వెలిగింది.

కమలతో చెప్పి వస్తాను అంటూ వాడు అక్కడకు వెళ్ళాడు. అయిదు నిమిషాలు గడిచాయో లేదో కాని. మణి అక్కడనుంచే రామం! అంటూ పిలిచాడు.

నేను కూడా కమలా వాళ్ళ యింటికి వెళ్ళాను.

అక్కడ కమల సోఫాలో కూర్చొని ముఖం చేతుల్లో కప్పుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది.

ఏం జరిగింది కమలా అని మణిఅడిగాడు.

ఎవరన్నా ఏమన్నా అన్నారా అని నేను అడిగాను.

ప్లీజ్ గో యవే ( Please go away ) అని కమల అన్నది. నేను ఏమీ అనలేక వరండాలోకి వచ్చి నిలబడ్డాను.

కమలా ప్లీజ్ ఏం జరిగిందో చెప్పవూ.

కాలేజీలో అంతా తలో రకంగా అంటున్నారు.

ఏ విషయం ?

కమల ఏం మాట్లాడలేదు.

మన విషయమేనా !

అవునన్నట్లుగా కమల తలవూపింది.

కొద్ది క్షణాలు యిద్దరూ ఏం మాట్లాడలేదు.

నన్ను పెళ్ళి చేసుకుంటావా కమలా అని మణి అడిగాడు బలవ్ యు.

కమల తలవంచుకునే మెల్లిగా నాన్న గారితో చెప్పండి అని అన్నది.

మరునాడు కమలా వాళ్ళ నాన్నగారు మణి వాళ్ళ నాన్నగారికి ఉత్తరం రాశారు. ఆ ఉత్తరంతో బాటు మణి కూడా కమల విషయం వాళ్ళ నాన్నగారికి అమ్మకు తెలియ పరిచాడు. ఈ రెండు ఉత్తరాలకు సమా ధానంగా వారంరోజులలో మణివాళ్ళ నాన్న గారు అతని మేనమామ మదరాసు వచ్చారు. లాంఛనంగా పెళ్ళిచూపులుజరిగాయి. ఆపెళ్ళి చూపులలో మాకు యింతవరకూ నిర్ధారణగా తెలియని విషయం ఒకటి బయటపడింది

కమల చాలా చక్కగా పాడుతుందని. ఇంతకంటె ఆశ్చర్యకరమైన విషయం మణి వాళ్ళ మేనమామకు యుక్తవయస్కురాలైన కుమార్తె వున్నదని ఆ చిన్నారిని నాకుయిచ్చి వివాహం చెయ్యాలని వున్నదని. ఆయన వ్యక్తం చెయ్యడం జరిగింది.

అక్కడితో ఆ వ్యవహారం పూర్తికాలేదు. పిల్లదాని ఫొటోకూడా ఆయన వెంటపట్టుకునే వచ్చాడు.

పిల్ల చాలాబాగుంది. అందులో సందేహం ఏంలేదు. అందగత్తే! కాని నాకు వచ్చిన సందేహ మల్లా యీ పిల్లని గురించి మణి నాతో ఎన్నడూ చెప్పలేదే! మేనరికంవుండగా బయట సంబంధం గురించి ఆయన చూడ వలసి అవసరం ఏం వచ్చింది ?

ఆయన చెప్పిన సమాధానం నాకు సబబు గానే తోచింది. జాతకాలు కలవలేదు.

ఈ మాట విన్న తరువాత ఆ పిల్ల ఫొటో మళ్ళీ తీరికగా చూశాను. చూస్తున్నంతసేపూ నా మనస్సులో మసలిన ప్రశ్న ఒకటే.

ఈ పిల్లను ఎక్కడో చూశాను ఎక్కడ? ఎప్పుడు

నేను ఫొటోవంక అదేపనిగా చూస్తున్నానని కాబోలు. ఆయన పిల్ల బంగారు చాయ అని అన్నాడు.

బంగారు ఛాయ! అన్నమాట నా చెవిని పడగానే నా మనస్సు ఒక్కసారి ఉలిక్కి పడ్డది. ఆలోచనల మెరుపు మెరిసింది.

పద్మాలాల్ వాని తను చెప్పిన నెలరోజుల గడువు తీరిపోయింది. ఇప్పటికి వచ్చేసి వుండాలి.

వెంటనే కూర్చున్న వాడిని లేచాను.

నువ్వు వక్కసారి వీలు చేసుకుని అమ్మాయిని చూశివెళ్ళాలి. నాన్నగారికి ఉత్తరం రాశాను. మా అమ్మాయి అని చెప్పడం కాదు కాని రామం, అటువంటి పిల్ల వెయ్యిమందిలో ఒకరు కూడా వుండరనుకో. నువ్వే చూస్తావుగా.

నాకు నువ్వు వచ్చింది.

రామం! అంటూ బాలచందర్ గారు పిలిచారా మనమంతా యీ వారంలో మణి వాళ్ళ వూరు వెళ్ళి తాంబూలాలు యిచ్చి రావాలి యీ విషయంలో నువ్వు ఆడపెళ్ళివారి పార్టీ అని అన్నాడు.

అలాగేనండి అని అన్నాను

ఒరేయి మణి అంటూ వాళ్ళ మేనమామ పిలిచాడు. రామాన్ని మనవూరు తీసుకుని వచ్చి శ్యామలను చూపించి అప్రువసిపించే బాధ్యత నీది అని అన్నాడు.

తప్పకుండా మామయ్యా అని మణి అన్నాడు

మరునాడు ఉదయం వచ్చిన బంధువు లంతా వెళ్ళిపోయారు. నేను మణి మిగిలాం!

కమల మణిని చూసి సిగ్గుపడటం మొదలు పెట్టింది

ఆ మధ్యాహ్నమే నాకొక వుత్తరం వచ్చింది. మేము తిరిగి వచ్చేశాం. సాయంకాలం మాయింటికి రావాలి, పద్మ.

ఈ ఉత్తరం మణికి చూపించాను. కమలకు కూడా చూపించాను

యిద్దరూ కూడబలుక్కున్నట్టు వకే మాట అన్నారు.

గుడ్ లక్.

దానికి అర్థం వాళ్ళిద్దరూ రారని నన్ను వక్కడినే వెళ్ళిరమ్మని అరఘడియ దాటితేనే గాని గ్రాహ్యంకాలేదు.

సరే నేను వక్కడినే పద్మవాళ్ళ యింటికి వెళ్ళాను వెళ్ళడం మామూలుగా కాదు. రాజు వెడలె రవితేజము లలర... అన్న పద్ధతిలో మస్త మస్తుగా ముస్తాబై యిష్టసఖిని చూడటానికని బయిలుదేరాను ఆరోజున బనాయించిన వేషం యీనాటికి నాకు బాగా గుర్తుంది.

అమెరికన్ మెటిరియిర్ బ్లాకు పాంట్ ఇంగ్లీషు పాప్లిన్ క్రీమ్ కలర్ షర్టు. గోల్డెన్ డాట్సువున్న బ్లాక్ కలర్ ఫ్రెంచి టై. రోలెక్సు గడియారం.

ఇవి అన్నీ కూడా ఎరువు సొమ్ములే. కాని నిలువుటద్దంలో చూచుకుంటే నా విగ్రహం నాకే మనోహరంగా కనిపించింది.

చిరునవ్వు వచ్చింది. మనస్సులో చిన్నారి మసలింది.

సాయంకాలం సంజె చీకట్లు రాకముందరే వాళ్ళ యింటి దగ్గర నా టాక్సీ ఆగింది.

కారు దిగి నేను యింటి వంక చూశాను. చూస్తూ అల్లానే నిలబడి పోయాను.